ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 07.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శాస్త్రీయ, సాక్ష్యాధారిత వైద్య చికిత్సలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ సూచించారు.

2. అరెస్టైన పలువురు బీఆర్ఎస్ నాయకులు విడుదలయ్యారు. ప్రభుత్వం తనను ఎందుకు అరెస్ట్ చేసిందో తెలిపాలని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

3. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ చేసిన దాడిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఖండించారు. ఇది పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్య అని విమర్శించారు.

4. పదవ తరగతి జీవశాస్త్ర పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 99.58 శాతం విద్యార్థులు హాజరయ్యారు.

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం**

ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనను పురస్కరించుకుని ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ప్రజల జీవన ప్రమాణాల్లో ఆరోగ్యం ప్రాముఖ్యతను గురించి ప్రముఖులు వివరించారు. హైదరాబాద్, రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని ప్రసంగిస్తూ... వైద్య రంగంలో విశేష సేవలు అందించిన వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందికి అవార్డులను అందజేశారు. "ఆరోగ్యం కోసం కలిసికట్టుగా - విజ్ఞానంతో నిలబడదాం" అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శాస్త్రీయ, సాక్ష్యాధారిత వైద్య చికిత్సలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యం అంటే కేవలం జబ్బులు లేకపోవడం మాత్రమే కాదని, శారీరక, మానసిక, సామాజిక సమతుల్యతతో కూడినదని, అప్పుడే అభివృద్ధి చెందిన సమాజం సాధ్యమవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ప్రాథమిక స్థాయి నుంచి సూపర్ స్పెషాలిటీ వరకు ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు, మందులు, ఇతర సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

డెస్క్

**HEALTH DAY:**

ఆసిఫాబాద్ జిల్లా, వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు కోవాలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. హరిత ముఖ్య అతిథిగా హాజరయ్యే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లా ఆసుపత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లా ఆస్పత్రిలో గైనకాలజీ

సేవలు అందుబాటులోకి వచ్చాయని, దీంతో రానున్న కాలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ తోపాటు, సూపరిండెంట్ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

**PTC, ASF**

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం - జిల్లాలు**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... "Together for Health – Stand with Science" అనే థీమ్‌ను ప్రస్తావిస్తూ ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు వరంగల్ జిల్లాలో వరల్డ్ హెల్త్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలియజేశారు.

ఆరోగ్య భారతాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య అన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో హెల్త్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న వైద్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు.

పిటిసి, మెదక్/సంగారెడ్డి/వరంగల్/నిజామాబాద్/భద్రాద్రీ

**సంగారెడ్డి**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో  ఈరోజు 5కే రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కలిసి జెండా ఊపి

ప్రారంభించారు. ఈ రన్ మెడికల్ కాలేజీ నుండి ఐబి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా మాత్రమే వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని, జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.

**పిటిసి, సంగారెడ్డి**

**HARISH RAO:**

పరిగి ఇండస్ట్రియల్ పార్క్ వద్ద భూములను పరిశీలించడానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావులను పోలీసులు అదుపులోకి తీసుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు విడుదలయ్యారు. ప్రస్తుత ప్రభుత్వం అప్రజాస్వామికమని, తనను ఎందుకు అరెస్ట్ చేశారో తెలిపాలని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిగిలో రైతుల భూములను అక్రమంగా లాక్కుని తన స్నేహితులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడం పగటి కల అని విమర్శించారు. కేసులు, విచారణల పేరుతో ప్రభుత్వం విపక్షాల గొంతు నొక్కుతోందని అన్నారు.

**DESK**

**డీజీపి**

తెలంగాణ, చత్తీస్ ఘడ్ సరిహద్దు అటవీ ప్రాంతమైన కర్రిగుట్ట ప్రాంతంలోని పామునూరును డీజీపి శివధర్ రెడ్డి, పీసీసీఫ్ సువర్ణ, డీజీ ఆపరేషన్ అనిల్ కుమార్ తో కలిసి ఈరోజు సందర్శించారు. 10 నెలల పాటు కొనసాగిన ఆపరేషన్ కగార్ తర్వాత కరిగుట్టలను కేంద్ర బలగాలు స్వాధీనం చేసుకుని ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి ప్రత్యేక ఛాపర్ లో అధికారులతో కలిసి కర్రిగుట్ట ప్రాంతాన్ని ఏరియల్ సర్వే చేసి పరిశీలించారు. అనంతరం పామునూరు అటవీ గ్రామంలో సీఆర్పీఎఫ్ క్యాంపు కార్యాలయ

భవనాల శంకుస్థాపనకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి ఆకాశవాణితో మాట్లాడుతూ...

సౌండ్ బైట్ ... డీజీపీ శివధర్ రెడ్డి

పిటిసి, ములుగు

**పొన్నం ప్రభాకర్**

రవాణా శాఖ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు సచివాలయంలో రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. రవాణా శాఖలో ప్రవేశపెట్టిన సంస్కరణల బుక్‌లెట్‌ను మంత్రి ఆవిష్కరించారు. రహవీర్ పథకంలో భాగంగా తొలి అవార్డును నల్గొండకు చెందిన గణపతి వెంకన్నకు అందజేసి, 25 వేల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో ఆదాయ లక్ష్యాలు, జిల్లాల వారీ ప్రగతిపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.

పిటిసి, హైదరాబాద్

**ఆది శ్రీనివాస్**

ప్రజా ప్రభుత్వంలో రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నట్లు, ప్రభుత్వ విప్  వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో మార్క్ ఫేడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**RAMCHANDER RAO:**

ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, వారి అనుచరులు జరిపిన దాడిని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఖండించారు. ప్రజాస్వామ్యానికి కీలక

స్తంభం వంటి మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య అని, ఇది పత్రికా స్వేచ్ఛకు ముప్పు అని ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజకీయ విమర్శలు సహజమని, ఏవైనా ఫిర్యాదులు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలి తప్పా హింసకు పాల్పడకూడదని సూచించారు. అసంతృప్తిని తట్టుకోలేకనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదని రామచందర్ రావు స్పష్టం చేశారు.

**DESK**

**SSC:**

రాష్ట్ర వ్యాప్తంగా 2 వేల 676 కేంద్రాల్లో పదో తరగతి జీవశాస్త్రం పరీక్షలు సజావుగా ముగిశాయి. మొత్తం 5 లక్షల 24 వేల 578 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, 5 లక్షల 22 వేల 387 మంది హాజరుతో 99.58 శాతం హాజరు నమోదైంది. అధికారులు 910 కేంద్రాలను సందర్శించగా, భద్రాద్రి జిల్లాలో ఒక మాల్ ప్రాక్టీస్ కేసు నమోదైంది.

**DESK**

**WATER:**

మెదక్ జిల్లా రైతులకు సాగునీరు అందించాలన్న డిమాండ్‌తో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం కమిషనర్‌ను ఆశ్రయించారు. రైతుల నష్టాన్ని నివారించేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘణపురం ఆనకట్టకు అత్యవసరంగా 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని హెచ్‌ఆర్సీ కమిషనర్‌ను కోరారు.

**PTC, MDK**

**గరీమ అగర్వాల్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**HEALTH DAY:** World Health Day was organized by the Asifabad district medical department under the leadership of DMO Dr. Seetaram today. As Chief Guest District Collector K. Haritha along with MLA's Kova Lakshmi, Palvai Harish Babu, Additional Collector David attended the programme. On this occasion the dignitaries unveiled World Health Day poster. Speaking at the event, they stressed that public health must be given top priority. Further they stated that necessary steps are being taken to improve facilities at Hospitals and Primary Health Centres across the district. They highlighted that as gynaecologic services have now been made available in the district, the delivery numbers are also expected to increase in coming day. Medical College Principal Dr. Subodh, Superintended Dr. Praveen, staff participated. PTC/ASF 11

**WATER;** Former Deputy Speaker and BRS District President Padma Devender Reddy approached the Telangana State Human Rights Commission demanding the release of irrigation water for Medak farmers. She submitted a representation seeking the urgent release of 0.3 TMC of water from the Singur Project to the Ghanpuram Anicut to save standing crops. Highlighting the BRS government's legacy in developing local agriculture, she stated that former CM KCR had dedicated Singur waters to the district. She urged the Commission to intervene immediately to prevent farmer losses and ensure the continued prosperity of the region's agricultural land. PTC/MDK 9

**SIRCILLA:** Rajanna Sircilla District Collector Garima Agrawal and Government Whip Adi Srinivas inaugurated the free distribution of temple calves to eligible farmers at the Thippapur Goshala. The Collector stated that small and marginal farmers with 1.5 to 5 acres of land from the erstwhile Karimnagar and surrounding districts are eligible after online verification by multi-departmental officials. To prevent misuse, all details are recorded on a dedicated website for future monitoring. The Collector urged farmers to ensure the welfare of the animals and noted that the Goshala has implemented extensive facilities, including coolers and veterinary services, for the calves' protection. PTC/RS 9

**NIZAMBAD:** Nizamabad District Collector Ila Tripathi and Additional Collector Kiran Kumar visited the EVM Godown at Vinayakanagar in the district headquarters today. As part of a routine field-level visit, they inspected the EVM storage facility & examined the seals of EVMs. Further, they also reviewed the police security arrangements. Later, they gave necessary instructions to officials. PTC/NZB 5

**KAGAR:** Telangana DGP Shivdhar Reddy, along with PCCF Suvarna and DG Operations Anil Kumar, visited the Pamunuru forest area in Mulugu district following the successful ten-month Operation Kagar. After conducting an aerial survey of the Karigutta hills, the DGP laid the foundation stone for CRPF camp buildings and inaugurated a new road for local families. He also distributed essential supplies, an auto-rickshaw, and a motorcycle to residents. Highlighting development efforts, he noted that 13 kilometers of a 30-kilometer interstate road are complete and urged the remaining six underground Maoist leaders to surrender and join mainstream society.

(BYTE DGP(ENG. BYTE FOR URDU) PTC/MLG9

**KAMAREDDY:** Kamareddy Collector Ashish Sangwan announced the establishment of a Drinking Water Monitoring Cell at the District Collectorate to provide immediate solutions to water scarcity during the summer. To facilitate public grievances, a dedicated toll-free number, 9908712421, has been launched. This service will remain operational daily from 10:00 AM to 5:00 PM until June 30th. The Collector urged residents to utilize this facility to report any water-related issues in the district, ensuring that the monitoring cell will work effectively to resolve complaints promptly and mitigate the impact of the summer heat on water supplies. PTC/KMR 9

**SANGAREDDY:** MLC Anjireddy and District Collector P. Pravinya flagged off a 5K Run organized by the Government Medical College to mark World Health Day. The run, spanning from the Medical College to IB, saw participation from officials, students, and youth. The Collector emphasized that a healthy lifestyle is fundamental to personal and social progress, praising the youth for prioritizing fitness early in life. She urged doctors to guide future generations on balanced diets, exercise, and mental peace. MLC Anjireddy highlighted the importance of a scientific outlook and lifestyle changes for holistic well-being in today's world. PTC/SR 9

**PONNAM:** Transport Minister Ponnam Prabhakar chaired a state-level review meeting at the Secretariat, where he launched a booklet detailing revolutionary reforms within the department. Under the Rahaveer scheme, he presented the inaugural award and a ₹25,000 cheque to Ganapathi Venkanna of Nalgonda. The Minister discussed revenue targets and district-wise progress for the 2024-26 financial years, instructing officials to ensure transparent services without causing public inconvenience. He emphasized strengthening field-level enforcement while identifying new revenue streams. The meeting was attended by Special CS Vikas Raj, Commissioner Ilambarithi, and other senior officials to strategize the department's future growth. PTC/HYD 10

**ANGANWADI:** In Mothkur municipality of Yadadri Bhuvanagiri district, Thungathurthi MLA Mandula Samelu distributed mobile phones to Anganwadi supervisors and teachers as part of an initiative by the Women and Child Welfare Department. During the event, the MLA highlighted the crucial role Anganwadi services play at the rural level and emphasized that equipping staff with modern technology would enhance service efficiency. He stated that these technological tools are essential for the effective delivery of government welfare schemes to the public, ensuring that benefits reach the grassroots level more transparently and promptly. PTC/YB 9

**ADI SRINIVAS:** Government Whip and Vemulawada MLA Adi Srinivas emphasized the state government's commitment to farmer welfare while inaugurating a Markfed maize procurement center in Rudrangi, Rajanna Sircilla district. He highlighted that the Congress government has spent ₹1.10 lakh crore on agriculture since coming to power, ensuring supportive prices for various crops. He urged maize farmers to utilize these centers, noting that a minimum support price of ₹2400 per quintal has been established. Additionally, he assured farmers that the government is dedicated to providing high-quality power supply to support their agricultural activities and enhance overall productivity across the state. PTC/RS 10 (BYTE ADI (Telugu))



**RAMCHANDER RAO:** BJP Telangana State President N. Ramchander Rao strongly condemned the attack on the ABN Andhrajyoti office by YSRCP leaders and their followers in Hyderabad. In a formal statement, he described the assault as a heinous act against a vital pillar of democracy and a direct threat to press

freedom. He emphasized that while political criticism is natural, grievances should be addressed through legal channels rather than through violence or intimidation. Rao asserted that such mob attacks reflect an inability to handle dissent and declared that violence has no place in a democratic society committed to free speech. DESK 8

**<u>SSC:</u>** The SSC Public Examinations for Biological Science were conducted smoothly across 2,676 centers today. Out of 5,24,578 registered candidates, 5,22,387 appeared, marking a 99.58% attendance rate. While officials visited 910 centers, one malpractice case was reported in Bhadradri District. Consequently, four examination personnel in Bhadradri and one invigilator in Siricilla District were relieved from their duties due to negligence. Despite these isolated incidents, the Director of Government Examinations confirmed that no paper leakages or outside disturbances occurred, ensuring the sixth day of examinations concluded peacefully and orderly throughout the state. DESK 9

**<u>HARISH:</u>** BRS leaders, including Harish Rao, Sabitha Indra Reddy, and Errabelli Dayakar Rao, were released from Shamshabad Police Station after being taken to the police stations while heading to inspect lands at the Parigi Industrial Park. Later, Harish Rao alleged that Chief Minister Revanth Reddy was illegally grabbing agricultural lands in Parigi and distributing them to his friends. He described the Congress rule as undemocratic and called the idea of Congress returning to power a daydream. He also criticized the government for suppressing opposition voices through cases and inquiries. DESK 8



**<u>HEADLINES;</u>**

1. World Health Day was celebrated across the state, with the Health Minister emphasizing science and evidence-based healthcare.
2. BRS leaders were released from Shamshabad Police Station; Harish Rao demanded an explanation for his arrest, calling the current administration undemocratic.
3. BJP’s N. Ramchander Rao condemned the YSRCP's attack on the ABN Andhrajyoti office, labeling it a heinous threat to press freedom.
4. The SSC Biological Science exam concluded smoothly with a 99.58% attendance rate.

**<u>ORDER</u>**

HEALTH DAY – SANGAREDDY - HARISH – KAGAR – PONNAM –

**BREAK**

RAMCHANDER RAO – SSC – ADI SRINIVAS – WATER – KAMAREDDY – SIRCILLA – NIZAMBAD – ANGANWADI – OTHER ITEM IF ANY….

**LEAD HEALTH DAY:** World Health Day is observed annually on April 7 to commemorate the founding of the World Health Organization and to highlight global health priorities. The day was celebrated across the state on grand scale today. Various programmes were organized district head quarters and dignitaries stressed on the importance of health. DESK

**DAMODAR:** On the occasion of World Health Day, Health Minister felicitated doctors, nurses, and other medical staff with awards in recognition of their exemplary services. Speaking at the event held at Ravindra Bharathi in Hyderabad, the Minister highlighted this year's theme "Together for Health – Stand with Science" and stressed the importance of science, collaboration, and evidence-based decisions in healthcare.He noted that health is not just the absence of disease but includes physical, mental, and social well-being, and forms the foundation of a developed society.The Minister praised government doctors, nurses, paramedical, and supporting staff for their tireless service, especially during the challenging COVID-19 period. He assured that the government is committed to strengthening the public health system by improving infrastructure, human resources, medicines, and diagnostic services from primary to super-specialty levels. DESK